
కేఎస్వీ
కవిత
రాత్రి

# రాత్రి

కవిత

కేఎస్వీ

ఓరియన్

# RAATRI

POEM

KSV

e book

JULY 2015

FIRST PUBLISHED PRINT BOOK 1978

ORION PUBLICATIONS
SRI SUGNANANANDA ASHRAMAM
NANDI CIRCLE K T ROAD
TIRUPATI 517501

RS 35

You are a real poet

దేవులపల్లి కృష్ణశాస్త్రి

Raatri is a great poem which sings of the pains and pleasures of the human heart

దాశరథి

అనుభూతీ వైచిత్రీ పెనవేసుకొన్న కవిత మీది

సి. నారాయణ రెడ్డి

అనుభూతి వలలో చిక్కిన రంగుల పిట్ట మీరు

గుంటూరు శేషేంద్ర శర్మ

ఎంత నెరజాణో అంత పసికూన రాత్రి
అనగలిగినందుకు కేఎస్వీ అచ్చమైన కవి

ఇంద్రగంటి శ్రీకాంత శర్మ

# రాత్రి

సుఖానికీ దుఃఖానికీ
శోభనం
కన్నీళ్ళూ ఆనందాశ్రువులూ
కలిసి ప్రవహించే నదికి
వంతెన
శూన్యానికి నిర్వచనం
అర్థ రాహిత్యానికి భాష్యం
మౌనం గుండెలో అలజడి
ఆందోళన మనస్సులో ప్రశాంతి
ఈ రాత్రి

ఆకు కదలని ఈ వేసవి రాత్రి
వేకువకై వేచి ఉండని ఈ రాత్రి

బ్రతుకంటే ఏమిటి
నిదుర కొరకు నిరీక్షణ

మనసు కొరకు వెదకినా
మలుపు కొరకు వేచినా
మెరుపు కొరకు చూచినా
తనివి తీరినది లేదు
యాత్ర ఆగినది లేదు
మనసు నిండినది లేదు

ఏదో నల్లని దాని కొరకు
ఏదో చల్లని దాని కొరకు
మత్తు లాంటి
మత్తులో కల లాంటి
మెత్తందనాలే వెదుక్కొనే మెత్తందనం లాంటి
ఏదో ఒడి కొరకు
ఆదమరచి పవళించడమే అర్చనైన
ఏదో గుడి కొరకు

నిరంతరం
నిరీక్షణ

చిన్నతనపు నవ్వులో
చిరు చిరు పువ్వులో
విరిసిన వెన్నెలలో
మెరిసిన కలువలో
ఇంత దయా
ఒకింత సానుభూతీ
నేనున్నానని
ఏ దూరం నుంచో ఓ లేఖా
బహు కాలానికి కలుసుకుని
బాగున్నావా అని పలకరింపూ
ఏం కోరుకున్నావోయ్ తమ్ముడూ
ఇంకేం కోరుకున్నావీ బ్రతుకులో

ఒకడు నవ్వుతాడు
వెకిలిగా
వేరొకడు వేలెత్తి చూపుతాడు
ముళ్ల కంచె కవతల
పువ్వులే ఉన్నాయని

లోలోపలే నిట్టూరుస్తావు
అంతలో నవ్వుకొంటావు

స్త్రీలు లక్ష మంది
కోటి కోట్ల మంది
తల్లి మాత్రం ఒక్కతే
ఆ లక్ష మంది లోనూ
కోటి కోట్ల మంది లోనూ
తల్లి మనసు ఒక్కటే

తల్లి మనసుకు తప్ప
మరి దేనికీ చెలామణీ ఉండకూడదని
ఎవ్వరూ చెయ్యరేమిటి శాసనం
ఏ ప్రభుత్వమూ పట్టించుకోదేం

రాత్రి నిద్రపోతూనే ఉంది
నంగనాచిలా
పాపం
రాత్రి చాలా మంచిది

నల్లటి శాటీన్ తెర మీద

జిగినీ బుటాలు చుక్కలు
వీటికి ప్రపంచమంతా ఒక్కటే
నగరాల్తో
మెర్క్యురీ లైట్లతో
మాట్లాడవు చుక్కలు
హలో చుక్కా అంటే
వస్తానక్కా అని మెరిసి
ముఖం తిప్పుకుంటాయి

చుక్కల కళ్ళెప్పుడూ
చిక్కటి అడవుల్నే చూస్తాయి
అడవులన్నీ పగళ్ళని ఎందుకు భరిస్తాయి?
రాత్రి చుక్కలొస్తాయని గాక

రాత్రికీ రహస్యానికీ
ఎంత సంబంధం ఉందనీ

అనంత కాలపు సందేహాలూ
సంకోచాలూ
భయాలూ స్వగతాలూ
నిట్టూర్పులూ

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Ratri](http://kinige.com/book/Ratri)**

* * *